## పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వేపై రోడ్డు ప్రమాదం

- ఒకదాని వెనుక మరోటి వరసగా 4 కార్లు ఢీ కొన్నాయ్
- పీవీఎన్ఆర్ పిల్లర్ నెంబర్ 139 ఎక్సప్రెస్‌వేపై ప్రమాదం
- కిలోమీటర్ మేర స్తంభించిన ట్రాఫిక్




**నిర్దేశం, రంగారెడ్డి :** పీవీఎన్ఆర్ ఎక్స్ప్రెస్ వేపై వరుసగా నాలుగు కార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కార్లు ధ్వంసమవగా ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి తెల్లవారుజామున పిల్లర్ నెంబర్ 139 వద్ద చోటు చేసుకుంది. తెల్లవారుజామున శంషాబాద్ నుంచి మెహిదీపట్నం వైపు వస్తుండగా ఓ వ్యాన్ పివిఎన్ఆర్ ఎక్స్ప్రెస్వేపై పిల్లర్ నంబర్ 139 వద్ద అస్మాత్తుగా ఆగింది. వెనకాల వస్తున్న కారు దానిని తప్పించె క్రమంలో డివైడర్ను ఢీకొంది. దాని వెనకాల వచ్చిన మరో మూడు కార్లు వరుసగా దానికి ఒకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వాహనాలు ధ్వంసం అవగా ఇద్దరికీ గాయాలయ్యాయి. కార్లు ఒకదానికొకటి వర్సాగా ఢీకొనడంతో సుమారు కిలోమీటర్ మేర వాహనాలు స్తంభించాయి. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. వాహనాలను నియంత్రించారు. ధ్వంసమైన కారులను అక్కడి నుంచి తరలించారు.

## ఎంపిపిపై గ్రామస్థుల దాడి

- తీవ్రగాయాలు



**నిర్దేశం, భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుల్లపల్లి మండలంలోని పర్లపల్లి గ్రామంలో రాత్రి టేకుమట్ల ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, సర్పంచి సర్వోత్తమ్ రెడ్డి, కారోబార్ లపై గ్రామస్తులు దాడి చేశారు. పర్లపల్లి గ్రామానికి చెందిన అబ్బు రాజేందర్ రెడ్డి టేకుమట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు. అధికారుల ఒత్తిడి, నాయకుల నిర్లక్ష్యంతో ఆత్మహత్యకు పాల్పడ్డట్లు గ్రామస్తులు భావిస్తున్నారు. అధికారులు నాయకుల నిర్లక్ష్యం వల్లే రాజేందర్ మృతి చెందాడని భావించిన బంధువులు, గ్రామస్తులు ఆగ్రహంతో రాత్రి రాజేందర్ రెడ్డి అంతక్రియల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, సర్పంచి సర్వోత్తమ్ రెడ్డి లపై దాడికి పాల్పడ్డారు. తీవ్ర గాయాలైన వారిని చికిత్స నిమిత్తం చిట్యాల ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం హనుమకొండ ఆస్పత్రికి తరలించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వేంకట రమణ రెడ్డి పరామర్శించారు.

## నైజీరియా ఫ్రాడ్ స్టార్ ఆరెస్ట్.. రిమాండ్

**నిర్దేశం, హైదరాబాద్ :** భారత్ మాట్రిమోని ద్వారా మహిళకు పరిచయమైన ఆదివేష్ యుఎస్ఎలో ఉంటున్న భారతీయుడిగా కార్డియో సర్జన్‌గా పరిచయం చేసుకున్న ఆదివేష్ ఇండియాకు వస్తున్నట్లు నమ్మించి మహిళ నుండి 27 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు. సికింద్రాబాద్ మార్కెట్ పి.ఎస్ పరిధిలోని గ్యాస్ మండిలోని మహిళ ఇంటికి లాకర్‌ను తీసుకువచ్చి ఇచ్చాడు. మరికొంత డబ్బును ఆదివేశ్‌కు బదిలీ చేసింది. 20 రోజులు గడిచినా రాకపోగా మరింత డబ్బును అడుగుతుండడంతో మహిళ పోలీసులను ఆశ్రయించింది. కేసునమోదు చేసుకున్న మార్కెట్ పోలీసులు నార్త్ జోన్ టాస్క్ పోర్స్ పోలీసులు రంగంలోకి దిగి కేసును చేధించారు. శనివారం డీసీపీ కార్యాలయంలో నార్త్ జోన్ డీసీపీ చందనా దీప్తి మీడియా సమావేశంలో పూర్తి వివరాలు వెల్లడించారు. సీసీ కెమెరాల ఆధారంగా ఇంటికి లాకర్ తీసుకొని వచ్చి ఇచ్చిన వ్యక్తి ఆలెక్స్ మార్క్‌గా గుర్తించిన పోలీసులు ఇండియాలో 20 ఏళ్ల నుండి ఉంటున్నట్లుగా గుర్తించారు.

# టీ కాంగ్రెస్‌పై నజర్

- ప్రభుత్వం ఏర్పాటుపైనే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టి
- రెండు నెలల్లో ఢిల్లీ నుంచి 30 మంది దూతలు
- కర్ణాటక తరహాలో రాష్ట్రంలోనే తిష్ట
- నేతల్లో విభేదాలకు చెక్ పెట్టేందకే
- ప్రజల్లోకి చొచ్చుకుపోయేందుకు కార్యాచరణ
- 'విజయభేరీ' సభ విజయవంతం చేసేందుకు క్షేత్ర స్థాయి సమీక్ష





**నిర్దశం, హైదరాబాద్ :**

తెలంగాణలో విజయం సాధించడానికి కాంగ్రెస్ పార్టీ కర్ణాటక వ్యూహాన్ని అమలు చేస్తోంది. పార్టీ నేతులపైకి కనిపిస్తున్నా.. అంతర్గతంగా హైకమాండ్ నుంచి ఓ వ్యవస్థ పార్టీ వ్యవహారాలను నడిపిస్తోంది. తెలంగాణ రాష్ట్రానికి గత రెండు నెలల్లో ఢిల్లీ నుంచి 30 మంది దూతలు వచ్చారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్ చౌదరి, మన్సుర్‌అలీ ఖాన్, విశ్వనాథ్ ఇక్కడే మకాం వేశారు.

గాంధీభవన్ నుంచి ఠాక్రే పర్యవేక్షణ చేస్తుండగా, మిగతా ముగ్గురు మాత్రం జిల్లాల్లో పర్యటిస్తున్నారుజిల్లాల్లో నిర్మాణం, పార్టీ బలోపేతం, అంతర్గత విభేదాలు తదితర అంశాలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ఏఐసీసీ కీలక నేతలు కృషి చేస్తున్నారు. పార్టీ దృష్టికి వస్తున్న సమస్యలను హైకమాండ్‌కు నివేదిస్తున్నారు. రాష్ట్రంలోని 17పార్లమెంట్ నియోజక వర్గాలకు ఒక ఇంచార్జితో పాటు వారందరికీ కన్వీనర్‌గా దీపదాస్ మున్షీని, కో కన్వీనర్‌గా మీనాక్షి నటరాజన్‌ను పార్టీ నియమించింది. ప్రజల్లోకి మరింతగా చొచ్చుకుపోయేందుకు కార్యాచరణ రూపొందించింది.

కర్నాటక ఎన్నికల తరహాలోనే టీపీసీసీకి మార్గనిర్దేశం చేసేందుకు అధిష్టానం ఇక్కడే తిష్ట వేసింది. ప్రతి సమావేశంలోనూ పాల్గొని అగ్రనేతలు దిశా నిర్దేశం చేస్తున్నారు. క్షేత్రస్థాయి పర్యవేక్షణలోనూ కీలకంగా వ్యవహరిస్తున్నారు. పరిస్థితులను చక్కదిద్దుతున్నారు. అభిప్రాయ భేదాలు బహిర్గతం కాకుండా కట్టుదిట్టం చేస్తున్నారు. పార్టీకి నష్టం కలిగించే చర్యలపై అధిష్టానం నిఘా పెట్టారు. పార్టీలో కోవర్టులను సైతం తోవకు తెచ్చినట్టు పార్టీ వర్గాలు అంటున్నాయి. పార్టీని అంతర్గతంగా బలోపేతం చేస్తూనే యశీలక నాయకులను గుర్తించి వారిని అనేక కమిటీల్లో నియమిన్నారు. అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో ఎవరికైతే టికెట్ రాదో వారిని బుజ్జగిస్తున్నారు.

ఈ విధంగా నాయకుల భవిష్యత్తుకు భరోసా ఇస్తూ.. ఎక్కడిక్కడే సర్దుబాటు చేస్తున్నారు. సీడబ్ల్యూసీ సమావేశాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర కాంగ్రెస్.. దాన్ని ఎన్నికల ప్రచారాస్త్రంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నది. ఈనెల 17న నిర్వహించబోయే విజయభేరి సభను విజయవంతం చేసేందుకు క్షేత్రస్థాయి నుంచి సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీకి ఊపు తెచ్చేలా ప్రయత్నిస్తున్నారు. సభకు భారీ జనసమీకరణ చేపట్టడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి ఇక తిరుగులేదనే సంకేతాలు ఇచ్చేందుకు నాయకత్వం ప్రయత్నిస్తున్నది.

మరోవైపు మ్యానిఫెస్టో కమిటీ, కమ్యూనికేషన్ కమిటీ, శిక్షణ తరగతుల కమిటీ, బీసీ డిక్లరేషన్ కమిటీ ఇలా రకరకాల కమిటీ సమావేశాలతో గాంధీభవన్ బిజీబిజీగా మారింది. మ్యానిఫెస్టో కమిటీ కీలకంగా మారబోతున్నది. విజయభేరి సభలో సోనియాగాంధీ ఇచ్చే ఐదు హామీలపై సుదీర్ఘ మంతనాలు జరుపుతున్నారు. అందులో మహిళా, రైతు, యువత, సంక్షేమం (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ), అసైన్డ్ భూములపై కీలక హామీలు ఉండనున్నాయి. కర్నాటక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటికే అమలు చేస్తున్న కాంగ్రెస్.. ఇక్కడ కూడా అదే మాదిరిగా హామీలిచ్చి అమలయ్యేలా రాహుల్ గాంధీ భరోసా కల్పించనున్నారు. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ, అభ్యర్థుల ఎంపికలోనూ ఆచీతూచీ వ్యవహరిస్తున్నట్టు తెలిసింది. అధిష్టానం చేపట్టిన సర్వేల ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేసే సూచనలు కనిపిస్తున్నాయి.

# కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడంలేదు

- మంత్రి హరీష్ రావు

**నిర్దేశం, హైదరాబాద్ :** ఆకలైనప్పుడు అన్నం పెట్టడం చేతకాని కాంగ్రెస్, ఓట్ల కోసం గోరు ముద్దలు తినిపిస్తామంటే ప్రజలు నమ్మరని మంత్రి హరీష్ రావు మండిపడ్డారు.

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన మైనార్టీ బంధు, బీసీ బంధు లబ్ధిదారుల తోపాటు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేసారు.

ఆదేవిధంగా జివో నంబర్ 58,59 ద్వారా లబ్ధిదారులకు రెగ్యులైజేషన్ మంజూరు పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, సంగారెడ్డి జిల్లా



కలెక్టర్ శరత్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పండుగ జరగుతుంది. నిన్న ఒకేసారి 9 మెడికల్ కాలేజీలు ప్రారంభించాము ఈరోజు పాలమూరు ప్రాజెక్ట్‌ను సీఎం కెసిఆర్ ప్రారంభిస్తున్నారు. ఎలాంటి షరతులు లేకుండా ఒక రూపాయి అప్పు లేకుండా నేరుగా లక్ష రూపాయలు బీసీ బంధు కింద ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీ ఆర్‌కి ధన్యవాదాలు అని అన్నారు.

నియోజవర్గాలను అభివృద్ధి చేయాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ బందు పథకాన్ని అమలు చేస్తున్నాను. బీసీల సంక్షేమంతో పాటు అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు ముఖ్యమంత్రికి కేసీఆర్ చేపట్టారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలను బీసీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలను బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసింది.మైనార్టీల సంక్షేమం పాటుపడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. మైనార్టీలు సురక్షితంగా ఉన్నారంటే అది తెలంగాణలోనే బిజెపి పాలిత ప్రాంతంలో మైనార్టీలు అభద్రత భావంతో ఉన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మైనార్టీ సంక్షేమంతో పాటు మైనార్టీ విద్యార్థుల కోసం పెద్ద ఎత్తున రెసిడెన్షియల్ పాఠశాలను కళాశాలలను ప్రారంభించారు.

## కాంగ్రెస్ స్కాం.. పోస్టర్ల కలకలం




**నిర్దేశం, హైదరాబాద్ :**

హైదరాబాద్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల నేపథ్యంలో శుక్రవారం రాత్రి వెలిసిన పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. కరప్ట్ వర్కింగ్ కమిటీ" అంటూ హైదరాబాద్ లో పోస్టర్లు వెలిసాయి. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యుల ఫొటోలు, వారు చేసిన స్కాముల వివరాలతో పోస్టర్ కనిపించాయి. హోర్డింగ్ లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా మొత్తం 24 మంది కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుల ఫొటోలు, వారి స్కాముల వివరాలతో పోస్టర్‌లు, బివేర్ ఆఫ్ స్కామర్స్ (స్కాములు చేసే వాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి) అంటూ టాగ్ లైన్ తో పోస్టర్‌లు వున్నాయి.

ప్రజలు పోస్టర్‌లను ఆసక్తిగా గమనిస్తున్నారు. యూపీఏ హయాంలో జరిగిన స్కాంల గురించి జనాలు మరోసారి చర్చించుకుంటున్నారు. మల్లికార్జున ఖర్గే.. నేషనల్ హెరాల్డ్ స్కాం, సోనియా గాంధీ.. నేషనల్ హెరాల్డ్ స్కాం, ఛాపర్ స్కాం, మన్మోహన్ సింగ్.. కోల్ అలోకేషన్ స్కాం, రాహుల్ గాంధీ.. నేషనల్ హెరాల్డ్ స్కాం, ఏకే ఆంటోనీ.. నేషనల్ హెరాల్డ్ స్కాం, మీరా కుమార్.. నేషనల్ హైవేస్ అథారిటీ స్కాం, దిగ్విజయ్ సింగ్.. రిక్రూట్‌మెంట్ స్కాం, చిదంబరం.. ఫోర్జరీ, స్టాక్ మార్కెట్, శారదా చిట్ ఫండ్, వీసా స్కాం, లాల్ థన్ వాలా.. మధ్యాహ్న భోజన స్కాం, లాటరీ స్కాం, ముఖుల్ వాస్నిక్.. ఎలక్షన్ టికెట్ స్కాం, ప్రాపర్టీ టాక్స్ స్కాం, ఆనంద్ శర్మ.. వాల్ మార్ట్ స్కాం, అశోక్ రావ్ చవాన్.. ఆదర్శ్ హౌసింగ్ సొసైటీ స్కాం, చరంజిత్ సింగ్ చన్నీ.. స్పోర్ట్స్ కిట్, ప్రభుత్వ ఉద్యోగాలు, థీమ్ పార్క్ స్కాం, ప్రియాంక గాంధీ వాద్రా.. నేషనల్ హెరాల్గ్ స్కాం, డీఎల్ఎఫ్ లాండ్ స్కాం, అభిషేక్ మనుసింఘ్వీ.. సీడీ రికార్డింగ్ స్కాం, జైరాం రమేష్.. కోల్ స్కాం, మహేంద్రజీత్ సింగ్ మాల్వియా.. అసిస్టెంట్ ఇంజినీర్స్ ట్రాన్స్‌ఫర్ స్కాం, కేసీ వేణుగోపాల్.. సోలార్ స్కాం, అధిర్ రంజన్ చౌదరి.. శారదా స్కాం, అంబికా సోని.. రైల్వే వాటర్ బాటిల్స్ స్కాం, అజయ్ మాకెన్.. రియల్ ఎస్టేట్ స్కాం, సల్మాన్ ఖుర్షీద్.. వీల్ చెయిర్ స్కాం, శశిథరూర్.. స్పాట్ ఫిక్సింగ్ స్కాంలను పోస్టర్లలలో పేర్కొన్నారు.

# అత్యాధునిక హంగులతో టీఎస్ ఆర్టీసీ నర్సింగ్ కళాశాల

- అందుబాటులోకి వచ్చిన నూతన భవనం
- ప్రారంభించిన సంస్థ చైర్మన్, విసి అండ్ ఎం.డి
- నర్సుల సేవలు అమోఘమంటూ కితాబు



**నిర్దేశం, హైదరాబాద్ :** అత్యాధునిక హంగులతో నిర్మించిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) నర్సింగ్ కళాశాల నూతన భవనం విద్యార్థులకు అందుబాటులోకి వచ్చింది.

రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో రూ.10 కోట్ల వ్యయంతో నాలుగు అంతస్థుల భవన సముదాయాన్ని సంస్థ నిర్మించింది. హైదరాబాద్ తార్నాక ఆస్పత్రి ప్రాంగణంలో శనివారం నర్సింగ్ కళాశాల నూతన భవనాన్ని సంస్థ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్, ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు ప్రారంభించారు.

అనంతరం తరగతి గదులు, ల్యాబొరేటరీలను వారు పరిశీలించారు. నూతన భవనంలో విద్యార్థులకు కల్పిస్తోన్న సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ మాట్లాడుతూ.. సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తార్నాక టీఎస్ఆర్టీసీ ఆస్పత్రికి అను సంధానంగా 2021-22 విద్యా సంవత్సరం నుంచి నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేశా మని తెలిపారు.

నర్సింగ్ కోర్సులు పూర్తి చేసిన వారికి వైద్య రంగంలో మంచి భవిష్యత్ ఉందని, విద్యార్థులందరూ టీఎస్ఆర్టీసీ అందిస్తోన్న నర్సింగ్ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆస్పత్రుల్లో నర్సులు కుటుంబ సభ్యుల్లాగా రోగులను పరిగణించి.. అత్యుత్తమ సేవలను అందిస్తున్నారని గుర్తుచేసుకున్నారు. చికిత్స సమయంలో రోగులకు తల్లికంటే ఎక్కువగా సేవలు అందిస్తూ ఎందరో ప్రాణాలను నిలబెడుతున్న నర్సుల సేవలు ఎనలేనివని కొనియాడారు. తనతో పాటు ఎండీ పట్టుదల, వ్యూహాత్మక నిర్ణయాలతో సంస్థ పురోభివృద్ధి సాధ్యం అవుతోందని, తాను చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సమయం నాటికి ఇప్పటికి సంస్థలో గణనీయంగా నష్టాలు తగ్గుముఖం పట్టాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్ద మనసుతో సంస్థ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తూ నిర్ణయం తీసుకున్నారని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.సి.సజ్జనర్ మాట్లాడుతూ, "నర్సింగ్ కోర్సుకు మంచి డిమాండ్ ఉన్నది. కోర్సు పూర్తి చేసిన నర్సింగ్ విద్యార్థులకు విదేశాలలోనూ అవకాశాలు మెండుగా లభిస్తున్నాయి. అందుకే, కష్టపడి చదివి విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని పేర్కొన్నారు. గత కొన్నేళ్ల క్రితం నర్సింగ్ కళాశాలను పెట్టాలని ఆలోచించిందనే విషయాన్ని గుర్తు చేస్తూ నేడు స్వల్ప వ్యవధి 12 నెలల కాలం లోనే నర్సింగ్ కళాశాల భవనం మెరుగైన సదుపాయాలతో పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిందన్నారు.

ఇది గోల్డెన్ ఛాన్స్ అంటూ నర్సింగ్ విద్యార్థులు బాగా చదువుకుని అటు కుటుంబ సభ్యులకు, ఇటు సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.

నర్సింగ్ కళాశాల భవనాన్ని రూ.10 కోట్లతో నిర్మించడం జరిగిందని, ఈ కళాశాల 50 మంది విద్యార్థులతో 2021-22 విద్యా సంవత్సరంలో ప్రారంభమైన ఈ కళాశాలలో మేనేజ్‌మెంట్ కోటా 20 సీట్లలో ఆర్‌టిసి ఉద్యోగుల పిల్లలకు యూనివర్సిటీ విద్యార్థులతో సమానంగా ఐదు సీట్లు కేటాయించడం జరుగుతోందని తెలిపారు.

నర్సింగ్ కోర్సులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు త్రిష, అమూల్యను ఘనంగా సన్మానించారు. త్రిషకు రూ.10 వేలు, అమూల్యకు రూ.7 వేల నగదు పురస్కారాలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) డాక్టర్ వి.రవీందర్, తార్నాక ఆసుపత్రి సలహాదారు, ఓఎస్డీ సైదిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణకాంత్, జాయింట్ డైరెక్టర్ (విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ) సంగ్రామ్ సింగ్ జి. పాటిల్, సీఈఈ రాంప్రసాద్, సీఎఫ్ఎం విజయపుష్ప, తార్నాక టీఎస్ ఆర్టీసీ ఆస్పత్రి సూపరింటెండెంట్ శైలజా కృష్ణ మూర్తి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వసుంధర తులసి, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలు సంగతేంది?

(మొదటిపేజీ తరువాయి)

చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కొట్టిపారేశారు. కానీ పార్లమెంట్ సెషన్‌లో జమిలిపై ఏదో ఒక నిర్ణయం ఉంటుందనే చర్చలు ఢిల్లీ సర్కిల్స్‌లో బలంగా వినిపిస్తున్నాయి. అందుకే బీఆర్ఎస్ వెయిట్ అండ్ సీ అన్న ధోరణి అనుసరిస్తున్నది. పార్లమెంట్ సమావేశాలు ముగిసే వరకు ప్రచారం వద్దంటూ ఎమ్మెల్యేలను కేసీఆర్ అలర్ట్ చేశారు.ఎన్నికలు లేట్ అవుతాయనే ప్రచారం బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై పడింది. ఇప్పటికే ఆ రెండు పార్టీలు ఎమ్మెల్యే ఆశావాహుల నుంచి అప్లికేషన్లు స్వీకరించాయి. కాంగ్రెస్‌కు 1,025 మంది, బీజేపీకి 6,003 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీటిని వడపోసి హైకమాండ్కు పంపించి.. లిస్ట్ రిలీజ్ చేయటమే తరువాయి.

ఈ నెలలోనే అభ్యర్థులను ప్రకటించాలని భావించిన కాంగ్రెస్.. తాజా పరిణామాలతో వెనక్కి తగ్గింది. హైదరాబాద్‌లో సీడబ్ల్యూసీ సమావేశాలు, తుక్కుగూడలో విజయభేరి సభ ఏర్పాట్లపైనే ఫోకస్ పెట్టింది. బీజేపీది కూడా ఇదే పరిస్థితి. ప్రస్తుతానికి అప్లికేషన్ల వడపోతను ఆపేసింది. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాల నిర్వహణపై దృష్టి పెట్టింది. దీంతో బీఆర్ఎస్ కూడా వరుసగా రెండో ఏడాది ప్రభుత్వం అధ్వర్యంలో సమైక్యతా వేడుకలకు ఏర్పాట్లు చేసుకుంది. ఈలోగా పార్లమెంట్ స్పెషల్ సెషన్‌లో ఏం జరుగుతుందనేది తేలిపోతుందని మూడు పార్టీలు భావిస్తున్నాయి. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో పెద్ద ఎత్తున బోగస్ ఓట్లు ఉండటాన్ని ఈసీ గుర్తించింది. దాదాపు 15 లక్షల వరకు బోగస్ ఓట్లు ఉన్నాయని రాజకీయ పార్టీలు ఈసీకి ఫిర్యాదులు చేశాయి. ఒక్కో ఇంటి నంబర్‌పై వందల ఓట్లు ఉన్నట్టుగా ఫీల్డ్ సర్వేలో నిర్ధారణ అయింది. హైదరాబాద్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో ఈ సంఖ్య పెద్ద ఎత్తున ఉందనే ఆరోపణలున్నాయి. ఒకవేళ బోగస్ ఓట్ల ఏరివేతకు ఈసీ ఆదేశిస్తే.. రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు ఆలస్యం కావొచ్చనే అనుమానాలు నెలకొన్నాయి.